## 2002-03

### శాశ్వత విద్యా ప్రమాణాలపై విజయ్ పబ్లిక్ స్కూల్ దృష్టి : అమృతలత

నిజామాబాద్, మే 2 (ప్రభాతవార్త): ర్యాంకుల గురించే కాకుండా శాశ్వత విద్యా ప్రమాణాలపై విజయ్ పబ్లిక్ స్కూల్ దృష్టి సారిస్తుందని ఆ సంస్థ కార్యదర్శి అమృతలత తెలిపారు. శుక్రవారం ఆమె 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ 2003 ఎస్సెస్సీ పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థులు సంతృప్తికరమైన ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. 100 శాతం ఉతీర్ణత శాతం సాధించడం ఒక ఎత్తయితే మొత్తం 114 మంది విద్యార్థుల్లో 33 మంది - 500లకు పైగా మార్కులు సాధించడం మరొక ఎత్తని ఆమె పేర్కొన్నారు. ఏడుగురు విద్యార్థులు మాథ్స్‌లో 100/100 మార్కులు సాధించారని ఆమె తెలిపారు. ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థులు కష్టపడి చదవడం వల్ల ఈ ప్రత్యేకతలు సాధించగలిగామని ఆమె పేర్కొన్నారు.

విద్యార్థుల చదువు పునాది బాగుండాలనే ఉద్దేశ్యంతో తాము గ్రేడింగ్‌పైనే దృష్టి కేంద్రీకరిస్తామని అమృతలత తెలిపారు. ర్యాంకులతో సంతృప్తి చెందకుండా శాశ్వత విద్యా ప్రమాణాలను సాధించేందుకు కృషి చేస్తామని ఆమె చెప్పారు. ఎస్సెస్సీలో కొందరు విద్యార్థులు పెద్దగా ప్రతిభ కనబరచకపోయినా ఇంటర్‌లో అద్భుతంగా రాణిస్తారని ఇందుకు విద్యలో సరైన పునాదే కారణమని ఆమె తెలిపారు.

వార్త

తేదీ: 3-5-2003

5/03

VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL



So many Golden memories are there to recall.... I wish I should get those days back.

I received a prize as a best player from the hands of hero Suman. It's one of the best memories of my schooling.

**Dr. M. Swaroopa Reddy**
**Dentist**
**D/o Sri Rama Krishna Reddy**
**Batch : 1993-94,**
**Adm.No.1214**
**Occupation :** Dentist

## 2003-04

### జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు చెక్కుల పంపిణీ

నిజామాబాద్ స్పోర్ట్స్, జూన్ 30 (ప్రభాతవార్త): నిజామాబాద్ నుంచి 2002-03 సంవత్సరం స్కూల్ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఇందూర్ క్రీడాకారులు పాల్గొని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి పతకాలు సాధించిన క్రీడాకారులకు 50 వేల నగదు బహుమతిని రాష్ట్రసాంకేతిక విద్యాశాఖ మంత్రి నేరేళ్ళ అంజనేయులు క్రీడాకారులకు సోమవారం జరిగిన ఒలంపిక్ రన్ సందర్భంగా జరిగిన సమావేశంలో క్రీడాకారులకు చెక్కును అందజేశారు. నిజామాబాద్ విజయ్ హైస్కూల్ నుంచి హరితేష్‌రెడ్డి అర్చరీ క్రీడాంశంలో నాలుగు బ్రాస్ మెడల్స్ సాధించి 20వేల రూపాయల చెక్కును అందుకున్నాడు.

వార్త

తేదీ 15-6-2003

6/03

### ఎన్.సి.సి. విద్యార్థులకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం:

నిజామాబాద్ స్పోర్ట్స్, ఆగస్టు 4 (న్యూస్‌టుడే): ఉద్యోగ నియామకాల్లో ఎన్.సి.సి విద్యార్థులకు ప్రభుత్వం ప్రాధాన్యం కల్పించిందని ఎన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ అవతార్ క్రిషన్ పేర్కొన్నారు. సోమవారం విజయ్ హైస్కూల్‌లో జరిగిన 'సబ్ యూనిట్ ఎన్.సి.సి జూనియర్ డివిజన్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్నల్ మాట్లాడుతూ డిగ్రీ స్థాయిలో ఉద్యోగ నియామకాల్లో ఎన్.సి.సి విద్యార్థులకే రిజర్వు చేశామన్నారు. జీవితంలో ఎదగాలంటే క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని ఉద్బోదించారు. కార్యక్రమంలో పాల్గొన్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ హెచ్.కె. భట్టాచార్య మాట్లాడుతూ, నేవీకి కొచ్చిన్‌లో, ఎయిర్ ఫోర్స్‌కు హైదరాబాద్‌లో, ఆర్మీకి డెహ్రాడూన్‌లో శిక్షణా కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. ఇందులో చేరిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందనీ, ప్రారంభవేతనం ఇతర అలవెన్సులు అన్ని కలిపి నెలకు 12వేల రూపాయల వరకు ఉంటుందనీ వీటి భర్తిలో ఎన్.సి.సి విద్యార్థులకు ప్రాధాన్యం కల్పిస్తారనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో సుభేదార్ మేజర్ గుర్నామ్‌సింగ్ మాట్లాడారు. పాఠశాల కార్యదర్శి అమృతలత కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కరస్పాండెంట్ వి. ప్రభాదేవి, ప్రిన్సిపాల్ టి. వసంతావివేక్, వైస్‌ప్రిన్సిపాల్ పి. సుజాత పాల్గొన్నారు.

ఈనాడు

తేదీ 5-8-2003

9/03



### 28నుంచి ఎన్.సి.సి. క్యాడెట్లకు శిక్షణ:

నిజామాబాద్ రూరల్, జులై 15 (న్యూస్ టుడే):

ఎన్.సి.సి అభ్యర్థులకు వార్షిక శిక్షణ శిబిరాన్ని ఈ నెల 28 నుంచి నిర్వహిస్తున్నట్లు ఎన్.సి.సి 12 ఆంధ్రా కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ అవతార్‌కిషన్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఈ శిక్షణా తరగతులు అభ్యర్థులకు దోహదపడుతాయన్నారు. మొదటి క్యాంపును జులై 16/18 నుంచి 27 వరకు నిర్వహిస్తామన్నారు. బాలుర సీనియర్ డివిజన్‌లో 290 మందికి, జూనియర్ వింగ్‌లో 50మంది కేడెట్లకు శిక్షణనిస్తున్నామన్నారు. అదేవిధంగా ఎన్.సి.సి క్యాడెట్లకు ఎ.బి.సి సర్టిఫికెట్ పొందడంలో జరిగే పరీక్షలకు శిక్షణనిస్తామన్నారు.....వివిధ పాఠశాలలతో పాటు విజయ్ హైస్కూల్‌లో గ్రూపు ను ఏర్పాటు చేశామన్నారు.

ఈనాడు

తేదీ 15-7-2003

7/03

### एनसीसी छात्रों के लिए रोजगार में आरक्षण : कर्नल

निजामाबाद, 4 अगस्त, (स्वतंत्र वार्ता) सोमवार की शाम शहर के मुबारकनगर क्षेत्र स्थित विजय हाईस्कूल में एनसीसी कमांडिंग आफिसर लेफि. कर्नल अवतार क्रिशन ने भाग लिया। इस अवसर पर उन्होने कहा कि डिग्री स्तर पर रोजगार नियुक्ति में एनसीसी विद्यार्थियों के लिए सीधे कुछ रोजगार आरक्षित किये गये है। उन्होने आह्वानित करते हुये कहा कि छात्र अनुशासन व समयका पालन करें। ए.ओ.एच.के. भट्टाचार्य ने कहा कि नेवी के लिए कोचिंग, एयरफोर्स के लिए हैदराबाद, आर्मी के लिए देहरादून में शिक्षण केन्द्र है और इनमें प्रारंभिक वेतन है और आफिसर कलब में सदस्यता, एलटीसी, मुफ्त चिकित्सा सुविधा व अन्य सुविधाएँ भी प्रदान की जाती है इसलिए छात्र एनसीसी में भाग लें। सुबेदार मेजर गुरूनाम सिंह ने बात करते हुये एनसीसी से होनेवाले उपयोगों की जानकारी दी । इस अवसर पर उप प्राचार्य पी. सुजाता वहाँ उपस्थित थीं।

स्वतंत्र वार्ता।

5-8-2003

8/03



### విజయ్ హైస్కూల్ ఎన్.సి.సి యూనిట్ ప్రారంభం

కంఠేశ్వర్, ఆగస్టు 4 (ప్రభాతవార్త): నిజామాబాద్ మండలం ముబారక్‌నగర్‌లోని విజయ్ హైస్కూల్‌లో సబ్‌యూనిట్ జూనియర్ డివిజన్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ప్రారంభ కార్యక్రమంలో ఎన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ అవతార్ క్రిషన్ మాట్లాడుతూ ఉద్యోగ నియమకాల్లో ఎన్.సి.సి విద్యార్థులకు రిజర్వేషన్లు ఉన్నాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, సమయ పాలన, పాటించాలని కోరారు. అడ్మినిస్ట్రేటివ్ అధికారి హెచ్‌కె భట్టాచార్య మాట్లాడుతూ నేవికి కొచ్చిన్, ఎయిర్ ఫోర్స్‌కి హైదరాబాద్, ఆర్మీకి డెహ్రాడూన్‌లు శిక్షణా కేంద్రాలుగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సుబేదార్ మేజర్ గుర్నామ్ సింగ్, పాఠశాల కార్యదర్శి అమృత లత, కరస్పాండెంట్ వి. ప్రభాదేవి, పాఠశాల ప్రిన్సిపాల్ టి. వసంతావివేక్, వైస్ ప్రిన్సిపాల్ సుజాత పాల్గొన్నారు.

వార్త

తేదీ 5-8-2003

10/03



మహబూబ్‌నగర్ జడ్పీ మైదానంలో మూడు రోజులపాటు జరిగిన 8వ రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలో అండర్-19 బాలికల విభాగంలో మూడో స్థానం పొందిన నిజామాబాద్ జట్టుకు ఆదివారం రాత్రి మెమెంటోను అందజేస్తున్న మహబూబ్‌నగర్ జడ్పీ చైర్‌పర్సన్ సీతా దయాకర్‌రెడ్డి.

ఈనాడు
తేదీ: 12-8-2003

11/03

### జాతీయస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు జిల్లా విద్యార్థులు

ఖిల్లా, ఆగస్టు 30 (న్యూస్‌టుడే): నిజామాబాద్ విజయ్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు జి. గౌతమ్, కె. అభినయ్‌లు డెహ్రాడూన్‌లో జరుగబోయే జాతీయస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొనేందుకు అర్హత సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ వసంతా వివేక్ తెలిపారు. వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌లో గౌతమ్, అభినయ్ పాల్గొని ప్రతిభ చూపారన్నారు. విజయ్ హైస్కూల్‌లో చదువుతున్న మరో విద్యార్థి బి. స్నేహిత్ రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌లో పాల్గొనేందుకు అర్హత సాధించాడని ప్రిన్సిపాల్ వివరించారు.

ఎన్.సి.సి. శిబిరంలోనూ ప్రతిభ:
నిజామాబాద్ పట్టణ శివారులోని నాగారం స్టేడియంలో ఇటీవల జరిగిన నేషనల్ క్యాడెట్ క్యాప్స్ వార్షిక శిక్షణా శిబిరంలో ఫైరింగ్ విభాగంలో విజయ్ హైస్కూల్ విద్యార్థులు జెశ్వంత్ రావు, సుధీర్‌కుమార్, ఎస్. రాజు, వెంకటేష్‌లు ప్రతిభ చూపి విజేతలుగా నిలిచారు.

ఈనాడు
తేదీ 31-8-2003

13/03

### రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో ఇందూరుకు బంగారు పంట



ఆర్చరీ రాష్ట్రస్థాయి పోటీలో పతకాలను సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ డి.వి. రాయుడు.

నిజామాబాద్ స్పోర్ట్స్, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త): కరీంనగర్ జిల్లాలో ఈ నెల 3 నుంచి రెండు రోజుల పాటు జరిగిన 12వ జూనియర్ ఆర్చరీ రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఇందూరు క్రీడా కారులు జిల్లా తరఫున ప్రాతినిథ్యం వహించి ప్రతిభ కనబరిచి 8 బంగారు పతకాలను సాధించినట్లు జిల్లా ఆర్చరీ సంఘం కార్యదర్శి నర్సారెడ్డి తెలిపారు.........

వార్త
తేదీ: 10-9-2003

14/03

### 'నేషనల్ సైన్స్ ఎగ్జిబిషన్'కు ఎంపికైన విజయ హైస్కూల్ విద్యార్థులు :

నిజామాబాద్ రూరల్, ఆగస్టు 28 (ప్రభాత వార్త): ఉత్తరాంచల్‌లోని డెహ్రాడూన్‌లో జరుగ నున్న 30వ జవహార్‌లాల్ నెహ్రూ నేషనల్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొనేందుకు విజయ్ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులు జి. గౌతమ్, కె. అభినయ్‌లు అర్హత సంపాదించారని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ వసంతావివేక్ తెలిపారు. ఈ సంవత్సరం 28న వరంగల్‌లోని ఫాతిమా హైస్కూల్‌లో జరిగిన స్టేట్‌లెవల్ సైన్స్ ఫేర్‌లో గైడ్‌గా బయాలజీ టీచర్ శైలజ ఆధ్వర్యంలో 'ఏరోబిక్ ప్యూరిఫికేషన్ ఆఫ్ సీవేజ్ వాటర్'లో పాల్గొన్న విజయ్ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులు జి. గౌతమ్, కె. అభినయ్‌లు నేషనల్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు అర్హత సంపాదించారని ఆమె తెలిపారు.

స్టేట్ లెవల్ సైన్స్ సెమినార్‌కు స్నేహిత్ ఎంపిక:
ఈ నెల 11న నిజామాబాద్‌లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో పాల్గొని ప్రథమ బహుమతి పొందిన విజయ్ హైస్కూల్‌కు చెందిన పదవతరగతి విద్యార్థి బి.స్నేహిత్ ఖమ్మం జిల్లా డి.ఆర్.ఎస్ పబ్లిక్ స్కూల్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌లో పాల్గొంటున్నారని స్కూల్ ప్రిన్సిపాల్ వసంతా వివేక్ తెలిపారు. నేషనల్, రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌లలో పాల్గొంటున్న విద్యార్థులకు విజయ్ హైస్కూల్ కరస్పాండెంట్ ప్రభాదేవి, ప్రిన్సిపాల్ వసంతావివేక్‌లు అభినందనలు తెలిపారు.

వార్త
తేదీ 29-8-2003

12/03





Art by:
M. Divya - VII A5
2005-06



కరీంనగర్ జిల్లాలో ఆర్చరీ పోటీలలో పతకాలను సాధించిన క్రీడాకారులను కలెక్టర్ రాయుడు అభినందిస్తున్న దృశ్యం

ఈనాడు
తేదీ: 10-9-2003

15/03

VIEWS OF ALUMNI

### ABOUT MY SCHOOL

I am happy to mention that I improved my leadership qualities because of my studies at Vijay Public School.



**G. Nishanth Reddy**
S/o Sri G. Krishna Reddy
Batch : 1999-2000,
Adm.No.2619

### About the promoter....

ఛాత్రవరేణ్యులకు మేధోవికసిత కేంద్రం - మీరు తీర్చిదిద్దిన ఈ 'విజయ్'!

- ఎ. లలిత కుమారి.
M.A.,M.Ed.



## ఇందూర్‌లో నేటి నుంచి తెలంగాణ స్థాయి క్రికెట్ టోర్నీ



తెలంగాణ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికైన ఇందూరు జట్టు

నిజామాబాద్ స్పోర్ట్స్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త) నిజామాబాద్ పట్టణంలోని పాలిటెక్నిక్ క్రీడా మైదానంలో తెలంగాణ స్థాయి అండర్-15 క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలు జరుగుతాయని జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు చంద్రసేనా రెడ్డి తెలిపారు.

వార్త

తేదీ: 11-9-2003

16/03

VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL



Well disciplined and systematic approach of the teachers made the students self - confident.

**V. Satish Chandra**
M.B.B.S - I year
S/o Sri V. Damodar
Batch : 2001-02,
Adm.No.2041

### THIRD PRIZE



One day while I was going to school with my father, I found that a pet dog was in distress. It looked as if some vehicle had hit it. I asked my father to stop the bike, picked up the injured animal, which was bleeding profusely and we drove to a nearby veterinary hospital. We ensured timely treatment to the critically wounded dog. On knowing about the incident, my teachers and class mates appreciated my initiative. So friends, I am confident that you would also respond in a similar manner and save help less animals.

Anuja
Class - VI,
Vijay Public School,
Nizamabad.

DECCAN Chronicle
Dt: 23-9-2003.

17/03

### విలువిద్యలో జాతీయ స్థాయికి ఎంపికైన ఇందూరు క్రీడాకారులు

నిజామాబాద్ స్పోర్ట్స్, అక్టోబర్ 31 (ఆన్‌లైన్): ఈ నెల 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు విజయవవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ విలువిద్యపోటీల్లో విజయ్ హైస్కూల్ విద్యార్థులు టి. చరితేష్ రెడ్డి, టి. హరితేష్ రెడ్డిలు ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు........ రాష్ట్రస్థాయిలో క్రీడానైపుణ్యాన్ని చాటి జాతీయ స్థాయికి ఎంపికైనందున ఆర్చరీ కోచ్ కూర్మిని, వ్యాయామ ఉపాధ్యాయులను ఆ పాఠశాల కార్యదర్శి అమృతలత అభినందించారు.

ఆంధ్రజ్యోతి

తేదీ 1-11-2003

18/03

### రాష్ట్రస్థాయి పోటీలకు విజయ్ హైస్కూల్ విద్యార్థులు

కంఠేశ్వర్, నవంబర్ 1 (ప్రభాతవార్త): రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు విజయ్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఖో-ఖో పోటీలకు అనూహ్య, ప్రియాంక రాజ్, స్మిత, రోహిణి, సుకన్య, రాహూల్, రవీంద్ర స్వామిలు ఎంపికయ్యారు. టేబుల్ టెన్నిస్, షటిల్, బ్యాడ్మింటిన్‌లో శ్వేత, ప్రియాంక, సుధారెడ్డి, ఎన్. ప్రియాంకలు ఎంపికయ్యారు. హ్యాండ్‌బాల్ పోటీలలో సాయి అచ్యుత్, నీలకంఠం, అభిలాష్, హేమంత్‌లు ఎంపికయ్యారు. అథ్లెటిక్స్‌లో నందా, అనీల్‌రెడ్డి, సుధారెడ్డి, స్రవంతి, నీలకంఠం, అభిలాష్‌లు ఎంపికయ్యారు. కబడ్డీలో అనీల్, నీలకంఠం, నజీర్, తేజస్వినిలు ఎంపికయ్యారు. వాలీబాల్ పోటీలలో రజిత, రజని, ప్రియాంకలు ఎంపికయ్యారు.

వార్త

తేదీ 2-11-2003

19/03

### చదువేకాదు..... ఆటపాటలూ ప్రధానం

నిజామాబాద్ కల్చరల్, నవంబర్ 7 (న్యూస్ టుడే): విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కేవలం చదువుకే అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని విద్యార్థి దశలో చదువు మాత్రమేకాదు... ఆటపాటలూ ఎంతో అవసరమని డిప్యూటీ డి.ఇ.ఓ. లింగయ్య సూచించారు.......

విజేతలు వీరే: శుక్రవారం......... టేబుల్‌టెన్నిస్ పోటీలలో ......... సీనియర్ విభాగంలో విజయ్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన హర్షవర్ధన్ ద్వితీయ స్థానంలో నిలిచాడు.

ఈనాడు

తేదీ 8-11-2003.

20/03

### ఆర్భాటంగా అర్బన్ క్రీడాపోటీలు ప్రారంభం

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 7 (ప్రభాత వార్త): నిజామాబాద్ అర్బన్ పాఠశాల క్రీడా పోటీలు ఆర్భాటంగా ప్రారంభమయ్యాయి. నిజామాబాద్ పట్టణంలోని 32 పాఠశాలల నుంచి 1500ల మంది క్రీడాకారులు ఈ పోటీల్లో ప్రాతినిధ్యం వహించారు. ఈ పోటీలను నిజామాబాద్ డిప్యూటీ ఎజుకేషనల్ ఆఫీసర్ లింగయ్య, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గుంటుపల్లి చిన్నయ్య ప్రారంభించారు...... మార్చ్‌పాస్ట్ అంశంలో 32 పాఠశాలలు పాల్గొనగా ప్రథమ స్థానాన్ని విజయ్ హైస్కూల్ విజయం సాధించింది.

వార్త

తేదీ 8-11-2003

21/03

### అర్బన్ పాఠశాల క్రీడా పోటీలు:

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 9 (ప్రభాతవార్త): అర్బన్ పాఠశాల క్రీడా పోటీల్లో.....36 అర్బన్ పాఠశాలల నుంచి 2 వేల మంది క్రీడాకారులు పాల్గొన్నారు.... ఖో-ఖో: అండర్-17 బాలికల విభాగంలో విజయ్ హైస్కూల్ ప్రథమ......., అండర్-17 బాలుర విభాగంలో విజయ్ హైస్కూల్ ద్వితీయ స్థానం సంపాదించారు.

వార్త

తేదీ 10-11-2003

22/03



### ఆటల పోటీల విజేతలు వీరే:

నిజామాబాద్ (అగ్రికల్చర్): నవంబర్ 9 (ఆన్‌లైన్): స్థానిక కలెక్టర్ మైదానంలో ఈ నెల 7వ తేదీన ప్రారంభమైన అర్బన్ అంతర్ పాఠశాలల ఆటల పోటీలు ఆదివారం ముగిశాయి............ ఖో-ఖో అండర్ 14 బాలుర విభాగంలో......... విజయ్ హైస్కూల్ జట్టు ద్వితీయ బహుమతులు గెలుచుకుంది. కబడ్డీ బాలికల అండర్ 17లో విజయ్ హైస్కూల్ ప్రథమ బహుమతులు గెలుచుకుంది.

ఆంధ్రజ్యోతి

తేదీ 10-11-2003

23/03

డియర్ స్టూడెంట్స్,
బాల్యం తెలియనితనం - టీనేజ్ తెలుస్తోన్నతనం !
'అంతా తెలును' అని.... టీనేజ్‌లోనే అనుకోవడం తెలివితక్కువతనం!

-ప్రిన్సిపాల్.



**XXIV TALENT SHOW**
**(10-11-2003)**

*Venue:*
*VHS, Nizamabad*

Chief Guest : **Sri PRABHAKAR,**
*(Famous Cine & T.V. Artist)*

Presided by : **Sri M. NARAYAN REDDY,** *Ex-M.P.*






*Chief Guest:* ***Sri Prabhakar,*** *(Famous Cine & T.V. Artist) Presided by:****Sri M. Narayan Reddy,*** *Ex-M.P.*



***Smt. Amrutha Latha falicilitating Sri M. Narayan Reddy, Ex-M.P.***



అద్దంలో ఎవరదీ... అచ్చం
నాలాగే వుంది ?




***Guests on the dais.***

**అలరించిన టాలెంట్ షో**

నిజామాబాద్ నవంబర్ 11 (ప్రభాత వార్త): విజయ్ పబ్లిక్ స్కూల్ స్థాపించి 24 సంవత్సరాలు అవుతోన్న సందర్భంగా 24వ టాలెంట్‌షోను ఆ స్కూల్ ఆవరణలో సోమవారం రాత్రి నిర్వహించారు. ఉత్సవాలకు మాజీ ఎం.పి ఎం. నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ నటుల నృత్య అనుకరణలతో ప్రేక్షకులను అలరించారు. యమునాతీరమున... సమయస్ఫూర్తి.... రోబో నాటిక తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విజయ్ సంస్థల ప్రమోటర్ జి. అమృతలత, ప్రిన్సిపాల్ వసంతావివేక్, వైస్ ప్రిన్సిపాల్ సుజాత, కరస్పాండెంట్ ప్రభాదేవి, గోల్డ్‌మెడల్ అవార్డు ప్రదాత సూర్యపాల్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**వార్త**
**తేదీ 12-11-2003**

**24/03**

**విజయ్ హైస్కూల్ టాలెంట్ షో**

ఖిల్లా, నంబర్ 11 (న్యూస్‌టుడే): పట్టణంలోని విజయ్ హైస్కూల్ ఆవరణలో సోమవారం రాత్రి 24వ టాలెంట్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ, టీవీ ఆర్టిస్ట్ ప్రభాకర్ సినీనటుల నృత్య అనుకరణలతో ప్రేక్షకులను అలరించారు. మహిళల ఆధ్వర్యంలో నడుపుతున్న విద్యాసంస్థ చిన్నారులలోని ప్రతిభను వెలికి తీయడమే కాకుండా ఉత్తమ మాతృమూర్తులకు బహుమతులను ప్రకటించి ఉత్తేజితుల్ని చేస్తోందని మాజీ ఎం.పి. నారాయణరెడ్డి అన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతుల్ని ఆకట్టుకున్నాయి.

**ఈనాడు**
**తేదీ 12-11-2003**

**25/03**

VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL

We had great experiences with a perfect blend of knowledge gaining and fun making at Vijay High School.

We are proud to be the ex-students of this institution.



**M. Swetha**
B.Tech. III Year (ECE)
**D/o Sri M. Jagan Mohan Rao**
**Batch : 2000-01,**
**Adm.No.1767**

### *About our managing committee.....*

Our managing committee plans before others could think of and reaches the goal before others attempt.



**- Mrs. D. REKHA,** M.Sc.,B.Ed.

## జాతీయ ఖోఖో పోటీలకు ఇందూరు క్రీడా కారులు

నిజామాబాద్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 10 (న్యూస్ టుడే): గోవాలో జరుగనున్న జాతీయ సబ్ జూనియర్ ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీలకు ఇందూరు ఖోఖో క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించిన 15వ సబ్ జూనియర్ ఖోఖో పోటీల్లో పాల్గొన్న జిల్లా బాల బాలికల జట్లు అద్భుతంగా రాణించాయి. ........ ఈ టోర్నీలోనే జాతీయ పోటీలలో పాల్గొనే జట్టు ఎంపికను నిర్వహించారు........ టి సింధూజ (విజయ్ పబ్లిక్ స్కూల్, నిజామాబాద్) జాతీయ పోటీలకు ఎంపికయ్యారు.

ఈనాడు

తేదీ 11-11-2003

26/03



కలెక్టర్ వెంకటేశ్వరరాయుడు చేతుల మీదుగా జ్ఞాపికను అందుకుంటున్న స్కేటింగ్ విజేత - గంగాసాగర్ - విజయ్ హైస్కూల్, నిజామాబాద్.

ఈనాడు

తేదీ: 13-11-2003

27/03

VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL

I find no words to appreciate the innumerable milestones achieved by my school -

Vijay High School. I thank all teaching staff and the management for helping me to frame my career and wish them all success ahead.



**G. Rajitha Maiya**
**B.D.S- III year**
**D/o Sri G. Anand Rao**
**Batch : 2000-01,**
**Adm.No.1752**

## అంతర్ పాఠశాల పోటీల్లో విజయ్ హైస్కూల్ ముందంజ

నిజామాబాద్ రూరల్, నవంబర్ 13 (న్యూస్ టుడే): నిజామాబాద్ అంతర్ పాఠశాలల క్రీడా పోటీలలో నిజామాబాద్ విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యున్నత ప్రతిభాపాటవాలను చూపారని పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. వివిధ అంశాల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రావీణ్యాన్ని చూపడం తమకెంతో గర్వంగా ఉందని ఆమె అన్నారు.

ఈనాడు

తేదీ 14-11-2003

28/03

## ఈ శతాబ్దం మాదే....

### తమ్ముడిని చూసి నేర్చుకుంటున్నా....



ఎ. సాహితి, అండర్-6 విజేత.

మా తమ్ముడు సాత్విక్‌ను చూసి స్కేటింగ్ నేర్చుకుంటున్నా. ప్రారంభంలో ఇంట్లోనే సొంతంగా ప్రాక్టీస్ చేసినా నేను విజయ్ పబ్లిక్ స్కూల్‌లో మూడో తరగతి చదువుతున్నా. నెల రోజుల నుంచే కోచ్ వద్ద స్కేటింగ్ నేర్చు కుంటున్నా.... కోచ్ వద్ద చేరిన నెల రోజులకే బహుమతి సాధించడం గర్వంగా భావిస్తున్నా.

### స్టేట్ ఛాంపియన్ కావాలని ఉంది:



ఎం. గంగాసాగర్, 10-14 గ్రూప్ విజేత.

గంగాసాగర్ ఏడాదిన్నర నుంచి స్కేటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. వైజాగ్‌లో జరిగిన స్టేట్ లెవల్ స్కేటింగ్ పోటీల్లో పాల్గొన్నాడు. ఖోఖో, చెస్ కూడా ఆడతాడు. స్కేటింగ్‌లో స్టేట్ ఛాంపియన్ కావాలని ఉందని పేర్కొన్నాడు.

### పదాల్లో తికమక..... అదే ఈ బుడతడి ప్రత్యేకత:



**వి. రాఘవ్ శ్రీవాత్సవ్..**

పూవు పుట్టగానే పరిమళిస్తుందన్నట్లు ఒకటో తరగతి చదువుతున్న రాఘవ్ శ్రీవాత్సవ(విజయ్ హైస్కూల్, నిజామాబాద్) మూడున్నరేళ్ల ప్రాయం నుంచే ఆంగ్ల పదాలను, కొటేషన్లను ఎడమ నుంచి కుడికి (రివర్స్) పలుకుతూ మేధావుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఆంగ్ల పదాలను తికమక పలకడంలో ఈ బుడతడు దిట్ట. ఈ బాలుని ప్రతిభను గుర్తించిన అప్పటి జిల్లా కలెక్టర్ జి. అశోక్ కుమార్ ఈ బాలుడి పేరును గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో పేరు నమోదు చేయించేందుకు ప్రత్యేక శ్రద్ధతీసుకున్నారు. పేరు నమోదు వ్యవహారం ప్రస్తుతం గిన్నిస్ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఉంది. ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామానికి చెందిన శ్యాంసుందర్, కృష్ణవేణి దంపతుల కుమారుడైన రాఘవ్ శ్రీవాత్సవ రాష్ట్రంలోని పలుచోట్ల తన ప్రతిభ ప్రదర్శించాడు. నిజామాబాద్ జూనియర్ ఛాంబర్ వారు 2002 సంవత్సరానికి గాను రాఘవను సూపిర్‌కిడ్‌గా ఎంపికచేసి సత్కరించారు.

### ఆటలంటే ప్రాణం:



**సాత్విక్ కుమార్..**

అయిదేళ్ల వయసు నుంచి బాల్‌భవన్ స్కేటింగ్‌లో శిక్షణ పొందుతున్న సాత్విక్ జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పోటీలలో విజయకేతనం ఎగురవేశారు. 1999 లో జిల్లా రోటరీ స్కేటింగ్ అసోసియేషన్ నిర్వహించిన పోటీలలో ప్రథమ స్థానం, రాష్ట్రస్థాయిలో తృతీయస్థానం కైవసం చేసుకున్నాడు. జిల్లాస్థాయి రోటరీ స్కేటింగ్ పోటీలలో వరుసగా మూడేళ్ళనుంచి ప్రథమ స్థానంలో నిలుస్తున్నాడు. ఈ నెల 9న జిల్లా రోలర్ స్కేటింగ్‌లో ప్రథమస్థానం పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ క్రీడల సందర్భంగా నిజామాబాద్ నుంచి హైదరాబాద్‌వరకు స్వర్ణాంధ్ర స్కేటింగ్ ర్యాలీలో పాల్గొని ప్రముఖులచే 'శభాష్' అనిపించుకున్నాడు. జిల్లాస్థాయిలో జరిగిన పోటీలలో స్నేహితులతో కలిసి తరచూ పాల్గొంటున్నానని, స్నేహితులతో గెలవటం మధురమైన అనుభూతి అని సాత్విక్‌కుమార్ పేర్కొన్నాడు. తమ పాఠశాల (విజయ్ హైస్కూల్) ఉపాధ్యాయులు కూడా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.

ఈనాడు

తేదీ 14-11-2003

29/03



Art by:
B. Gouthami - VIII $A_1$
2005-06



Art by:
B. Sruthi - X $A_3$
2005-06



Art by:
P. Brijesh - IV $A_1$
2005-06

### అర్బన్ క్రీడా పోటీల్లో విజయ్ హైస్కూల్ ప్రతిభ:



నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 14 (ప్రభాత వార్త): నిజామాబాద్ అర్బన్ అంతర్ పాఠశాల క్రీడా పోటీల్లో విజయ్ హైస్కూల్ విద్యార్థులు అండర్ 14, 17 విభాగాల్లో 14 క్రీడాంశాల్లో ప్రతిభను కనబరిచారు. మార్చ్‌పాస్ట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ క్రీడాంశాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించారని విజయ్ హైస్కూల్ కరస్పాండెంట్ కార్యదర్శి అమృతలత తెలిపారు.

అమృతలత 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఈ నెల 7, 8, 9 తేదీల్లో జరిగిన అంతర్ పాఠశాల పోటీల్లో విజయ్ హైస్కూల్ క్రీడాకారులు ఏడు షీల్డ్‌లు సాధించారు. 300 అథ్లెటిక్స్ క్రీడాంశంలో 30 బహుమతులు గెలుచుకున్నారని అన్నారు. పాఠశాల నుంచి జిల్లా, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. పాఠశాల నుంచి క్రీడాపోటీల్లో వివిధ అంశాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ఎంపికైన క్రీడా కారులకు పాఠశాల తరపున ప్రత్యేక వసతులు కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. పాఠశాలల్లో క్రీడా అభివృద్ధికోసం ప్రత్యేక కోచ్‌లను నియమించి సమ్మర్, వింటర్ కోచింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పాఠశాల తరపున ప్రతిసంవత్సరం రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారని అన్నారు. అథ్లెటిక్ అంశంలో అండర్ 14, 17, విభాగంలో 100, 200, 400, 800, 1500 డిస్కస్‌త్రో, జావిలిన్‌త్రో, షాట్‌పుట్, లాంగ్‌జంప్, హైజంప్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారని అన్నారు.

**వార్త**

**తేదీ 15-11-2003.**

**30/03**

### అండర్-16 బాలుర క్రికెట్ జట్టు

రాష్ట్రస్థాయి అండర్-16 బాలుర క్రికెట్ పోటీలకు జిల్లా జట్టు ఖరారైంది. రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించే జిల్లా అండర్-14, అండర్-16 బాలుర జట్లు ఎంపిక రాజారాం స్టేడియంలో ఆదివారం నిర్వహించి నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ నిర్వహణా కార్యదర్శి తెలిపారు....... ఎంపికైన క్రీడాకారుల వివరాలు ఇలా ఉన్నాయి. అండర్-16 జట్టు టి. నిఖిల్...... అవినాష్ (విజయ్ హైస్కూల్, నిజామాబాద్)..... లు ఎంపికయ్యారు.

**ఈనాడు**

**తేదీ 17-11-2003**

**31/03**



### రాష్ట్రస్థాయి ఈత పోటీలకు జిల్లా బాల బాలికలు

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 17 (న్యూస్‌టుడే): రాష్ట్రస్థాయి అంతర్ పాఠశాలల అండర్-14, అండర్ 17 బాల బాలికలు ఈత పోటీలకు జిల్లా క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జిల్లా బాలబాలికలు నిజామాబాద్‌లోని సుభాష్ హెల్త్‌క్లబ్ స్విమ్మింగ్‌పూల్‌లో అదివారం ఎంపికచేసినట్లు స్కూల్‌గేమ్స్ నిర్వహణా కార్యదర్శి తెలిపారు. ఎంపికను పి.డి. ప్రభాకర్‌రెడ్డి (నవీపేట్), పి.ఇ.టి.లు నాంచారి లక్ష్మణ్ (న్యాల్‌కల్), డి. శంకర్ (ఖలీల్‌వాడి), సుభాష్‌క్లబ్ కోచ్ పండరిలు నిర్వహించారు. రాష్ట్రస్థాయి అండర్-14, అండర్-17 బాలికల స్విమింగ్‌పోటీలు 18 నుంచి 20వరకు హైదరాబాద్‌లో జరుగుతాయి. ఈ పోటీలకు జిల్లా జట్లు మంగళవారం ఉదయం 4 గంటలకు ఇక్కడినుంచి బయలుదేరి వెళ్తున్నాయి. ఎంపికైన క్రీడాకారుల వివరాలు ఇలా ఉన్నాయి.

అండర్-14 విభాగం (బాలురగ్రూపు): ............. 100 మీటర్ల ఫ్రీస్టైల్: బి. పవన్ ........ 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్: .......బి. శ్రవణ్ (విజయ్ హైస్కూల్ స్కూల్)

**ఈనాడు**

**తేదీ 18-11-2003**

**32/03**

### ఫండూఫెస్ట్‌లో విజయ్ విద్యార్థుల ప్రతిభ

నిజామాబాద్ కల్చరల్, నవంబర్ 17 (న్యూస్ టుడే): హైదరాబాద్ శివారులోని రామోజీ ఫిల్మ్ సిటీలో బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన 'ఫండోఫెస్ట్' 30 సాంస్కృతిక కార్యక్రమంలో పట్టణానికి చెందిన విజయ్ హైస్కూల్ విద్యార్థులు బహుమతులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ వి. ప్రభాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు పలు ప్రదర్శనలు ఇచ్చారని ఈ ప్రదర్శనకు బహుమతులు అందుకున్నట్లు ఆమె చెప్పారు. నృత్య ప్రదర్శన కేటగిరి-1-2 బహుమతులు సాధించారని, క్రీడల విభాగంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన అవినాష్, నిఖిల్, సిద్ధార్థరెడ్డి, పవన్, అభినవ్‌రెడ్డిలకు కరస్పాండెంట్ వి. ప్రభాదేవి అభినందించారు.

**ఈనాడు**

**తేదీ 18-11-2003**

**33/03**

### సీనియర్ కబడ్డీ పోటీలకు జిల్లా జట్లు

నిజామాబాద్ స్పోర్ట్స్ నవంబర్ 21 (న్యూస్‌టుడే): నల్గొండలో ఈనెల 28 నుంచి 30 వరకు జరుగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ (పురుషుల, మహిళల) కబడ్డీ పోటీలకు జిల్లా జట్లు ఖరారయ్యాయి. పురుషుల జట్టు గత వారం ఎంపిక చేయగా మహిళల జట్టు ఎంపిక శుక్రవారం జరిగిందని జిల్లా కబడ్డీ సంఘం కార్యదర్శి ఎ. లింగయ్య వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి......... మహిళల జట్టు ..... సంపద (విజయ్ హైస్కూల్, నిజామాబాద్)...... ఎంపికయ్యారు.

**ఈనాడు**

**తేదీ 22-11-2003**

**34/03**

### రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్ టోర్నీకి జిల్లా జట్టు

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 26 (న్యూస్‌టుడే): రాష్ట్రస్థాయి అంతర్ పాఠశాలల అండర్-14 బాలుర క్రికెట్ పోటీలకు జిల్లా బాలుర జట్టు ఎంపికైంది. రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు తొలుత డిసెంబర్‌లో జరుగనున్నాయని క్యాలెండర్‌లో వెల్లడించారు. కాని పోటీలను 28 నుంచి 30 వరకు నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సమాచారం అందించింది. పోటీలు సరూర్‌నగర్‌లోని వి.ఎం.హోమ్ హైస్కూల్‌లో జరుగనున్నాయి. జిల్లా అండర్-14 క్రికెట్ జట్టును అండర్-17 జట్టుతో పాటు ఎంపిక చేశామని జిల్లా స్కూల్ గేమ్స్ నిర్వహణ కార్యదర్శి తెలిపారు..........

అండర్ 14 జట్టు: ......... అభినవ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి ....... బి. వపన్ (విజయ్ హైస్కూల్, నిజామాబాద్)...... లు ఎంపికయ్యారు.

**ఈనాడు**

**తేదీ 27-11-2003**

**35/03**

VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL

Special care and guidance given by our teachers helped me to score remarkable marks in my X class.



**V. Nitish**, Inter
**S/o Sri V. Damodar,**
**Batch : 2003-04, Adm.No.2441**

VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL

I am proud to be a product of Vijay High School. our teachers take proper care for the allround development of the students.



**G. Sravani,**
**M.B.B.S - I year**
**D/o Sri Narsimha Swamy**
**Batch : 2001-02,**
**Adm.No.1984**

**విజయ్ హైస్కూల్ విద్యార్థులకు ఉత్తరాంచల్ గవర్నర్ ప్రశంస**

మాక్లూర్ నవంబర్-28 (ప్రభాతవార్త): నిజామాబాద్ మండలం ముబారక్‌నగర గ్రామ సచివాలయ శివారులో గల విజయ్ హైస్కూల్ విద్యార్థులను ఉత్తరాంచల్ గవర్నరు సుదర్శన్ అగర్వాల్ ప్రశంసించారు.

డెహరాడూన్‌లో నిర్వహించిన 30వ జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ సైన్స్ ఎగ్జిబిషన్ ఫర్ చిల్డ్రన్‌కు గైడ్ టీచర్‌గా శైలజ, 10వ తరగతి విద్యార్థులు జి. గౌతంరెడ్డి, కె. అభినయ్‌లు పాల్గొన్నారని పాఠశాల ప్రిన్సిపాల్ టి. వసంత వివేక్ చెప్పారు. 'ఏరోబిక్ ప్యూరిఫికేషన్ ఆఫ్ సివేజ్ వాటర్' ను విద్యార్థులు తయారుచేసి పలువురి మన్ననలను పొందారని ఆమె చెప్పారు. జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ సైన్స్ ఎగ్జిబిషన్ ఫర్ చిల్డ్రన్ బుక్‌లెట్‌లో కూడా పబ్లిష్ చేసినట్టు ఆమె తెలిపారు. సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొని గవర్నర్ ప్రశంసలు పొందిన గౌతం, అభినయ్‌లను పాఠశాల కరస్పాండెంట్ వి. ప్రభాదేవి, ప్రిన్సిపాల్ వసంతావివేక్, వైస్ ప్రిన్సిపాల్ పొద్దుటూరి సుజాత అభినందించారు.

**వార్త**
తేదీ 29-11-2003

36/03

**మా యాజమాన్యం....**



అసాధ్యాలనుకునేవి సుసాధ్యం చేయగల
రథసారధులు మా విజయ్ అధినేతలు !

-శ్రీ పి.యల్. రాధాకూమార్, M.A.(Tel) T.P.T

## ఇందూరులో విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన

( 2-12-2003 నుండి 4-12-2003 వరకు నిర్మల హృదయ గర్ల్స్ హైస్కూల్‌లో జరిగిన విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో



'అన్‌మ్యానండ్ రైల్వేగేట్'ను ప్రదర్శిస్తోన్న విజయ్ హైస్కూల్ విద్యార్థులు: ఆర్. విస్మత్, యస్. సన్నిత్



'మెయిజ్ స్టార్స్' ను వివరిస్తోన్న యం. ప్రమోద్, శివరాం.



'ఇంక్రీజింగ్ ది డ్యూరేషన్ ఆఫ్ ట్యూబ్‌లైట్'కి ప్రథమస్థానం సాధించిన పూజ, నీహారిక

**ఈనాడు**
తేదీ: 5-12-2003

38/03

**ODE TO INNOVATION**

It's an Ode to innovation, Oodles of talent seemed overflowing from the young minds at the State Science Fair being organised at Patibandla Sitaramaiah High School in Guntur........ Can anybody make a failed fluorescent tube light function normally ? Perhaps none. But, the electricity wiz kid, Puja from Vijay High School, Nizamabad does it using a resistor, a couple of failed capacitors and a set of four IN4007 diodes.

**THE HINDU**
Dt: 12-12-2003

39/03

**సైన్స్ ఎగ్జిబిషన్‌లో విజయ్ హైస్కూల్ ప్రతిభ**

నాగారం, నవంబర్ 28 (న్యూస్‌టుడే): ఉత్తరాంచల్ రాష్ట్ర రాజధాని డెహరాడూన్‌లో జరిగిన 30వ జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ సైన్స్ ఎగ్జిబిషన్ ఫర్ చిల్డ్రన్‌లో నిజామాబాద్ విజయ్ హైస్కూల్ విద్యార్థులు ప్రశంసలందుకున్నారని ఆ హైస్కూల్ ప్రిన్సిపాల్ టి. వసంత వివేక్ తెలిపారు. నవంబర్ 17 నుంచి 22 వరకు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో ఉపాధ్యాయురాలు గైడ్ ఎస్. శైలజ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులు తయారుచేసిన 'ఏరోబిక్ ప్యూరిఫికేషన్ ఆఫ్ సీవేజ్ వాటర్' పద్ధతి పలువురి మన్ననలు పొందిందన్నారు. ఎగ్జిబిషన్ ముగింపు ఉత్సవంలో ఉత్తరాంచల్ గవర్నర్ సుదర్శన్ అగర్వాల్ విజయ్ హైస్కూల్ విద్యార్థులను ప్రశంసించారని, ఈ కార్యక్రమంలో విజయ్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులు జి. గౌతమ్, కె. అభినయ్ పాల్గొన్నారని అన్నారు.

**ఈనాడు**
తేదీ 29-11-2003

37/03



Art by:
B. Sushanth Goud. - VI A5 - 2005-06

**బహుమతుల ప్రదానం**

నిజామాబాద్ (అగ్రికల్చర్), డిసెంబర్ 13 (ఆన్‌లైన్): ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్‌పోటీలలో గెలుపొందిన వారికి ఈ నెల 14వ తేదీన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో జాయింట్ కలెక్టర్ జి. వెంకట్ రాంరెడ్డి బహుమతులు ప్రదానం చేస్తారని ప్రోగ్రాం డైరెక్టర్ విద్యాసాగర్ తెలిపారు. వ్యాసరచన పోటీలలో....... ప్రణవ, సంపద (విజయ్ పబ్లిక్ స్కూల్) తదితరులకు బహుమతులు ప్రదానం చేశారు.

**ఆంధ్రజ్యోతి**
తేదీ 14-12-2003

40/03

## About the promoter....



She is soft and stern... it's a magical combination. Her toughness is her gentleness. Her motivation is her 'pass key' as an administrator.

-T. SAI LAKSHMI, M.Sc.,M.A.,B.Ed.



**విజయ్ హైస్కూల్ విద్యార్థుల ప్రదర్శన జాతీయ సైన్స్‌ఫేర్‌కు ఎంపిక:**

నిజామాబాద్ రూరల్, డిసెంబర్ 15 (న్యూస్ టుడే): గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్‌లో నిజామాబాద్ విజయ్ హైస్కూల్ ప్రదర్శించిన ప్రదర్శన జాతీయస్థాయి సైన్స్ ఫేర్‌కు ఎంపికయినట్లు పాఠశాల ప్రధాన కార్యదర్శి అమృతలత తెలిపారు. సమాచార సాంకేతిక విభాగంలో విజయ్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన 'కాలిన ట్యూబ్‌లైట్‌ను వెలిగించడం' అనే అంశం రాష్ట్రస్థాయి ప్రదర్శనలో తృతీయస్థానాన్ని సాధించిందని చెప్పారు. రెండు వైపులా కాలి నల్లగా మసిలా మారిన ట్యూబ్‌లైట్‌ను ఐ.ఎన్.4007 నంబరు గల నాలుగు డయోడ్లు, ఒక సీలింగ్ ఫ్యాన్ రెస్టార్, సీలింగ్‌ఫ్యాన్ కండెన్సర్‌లతో మొత్తం 6.50 పైసలతో తయారుచేసి, మూడు సంవత్సరాల వరకు వెలిగించేలా విద్యార్థులు పూజ, నీహారికలు చేసిన ప్రయోగం జాతీయ స్థాయి సైన్స్‌ఫేర్‌కు ఎంపిక అయింది. ఈ అంశానికి ఎం. నర్సింహాచారి గైడ్ టీచర్‌గా వ్యవహరించారు.

ఈనాడు
తేదీ 16-12-2003

41/03

**జాతీయ సైన్స్‌ఫేర్‌కు విజయ్ హైస్కూల్ విద్యార్థులు**

నాందేవ్‌వాడ, డిసెంబర్ 15 (ప్రభాత వార్త): ఈ నెల 10 నుండి 13 వరకు గుంటూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌లో నిజామాబాద్‌కు చెందిన విజయ్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని తృతీయ స్థానాన్ని సాధించి, జాతీయ, సౌత్ ఇండియాలో నిర్వహించే సైన్స్‌ఫేర్‌కు ఎంపికయ్యారని ఆ పాఠశాల కరస్పాండెంట్ ప్రభాదేవి తెలిపారు. తమ పాఠశాలలో 8వ తరగతి అభ్యసిస్తున్న పూజ, ఉపాధ్యాయుడు నర్సింహాచారి సహకారంతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికయిందని తెలిపారు. రెండు వైపులా ఫెయిలైన ట్యూబ్‌లైట్‌ను, పొడవైన ఐ.ఎన్ 4007 నెంబర్ గల నాలుగు డయోడ్స్, ఒక సీలింగ్ ఫ్యాన్ రెస్టర్, సీలింగ్ ఫ్యాన్ కండెన్సర్లు మొత్తం రూ. 6-50 పైసల ఖర్చుతో తిరిగి 3 సంవత్సరాలు ఉపయోగించే విధంగా ప్రయోగంచేసి సఫలం చెందారని తెలిపారు. 'ఫుడ్ అండ్ హెల్త్' విభాగంలో ప్రియాంక, సమీర అనే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి సౌత్ ఇండియా స్థాయి ప్రదర్శనలకు ఎంపికయ్యారని తెలిపారు. పాఠశాల కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేసిన విద్యార్థులకు పాఠశాల తరపున అభినందనలు తెలియ జేశారు.

వార్త
తేదీ 16-12-2003

42/03

VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL

Our School is the best school. It prepares pupils to develop in all fields in addition to excelling in academics.



**Rupesh Kumar. K**, B.Sc.(M.S.Cs)
**S/o Sri Haridas. K**
**Batch : 1996-97, Adm.No.1431**

## జాతీయ సైన్స్‌ఫేర్‌కు 'విజయ్' ప్రయోగం

('కబురు' విలేకరి)

నిజామాబాద్, డిసెంబర్ 17: ఈనెల 10 నుంచి 13 వరకు గంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనకు స్థానిక విజయ్ హైస్కూల్ నుంచి రెండు ప్రయోగాలు ఎంపిక కాగా ఒక ప్రయోగం జాతీయస్థాయి ప్రదర్శనకు మరో ప్రయోగం దక్షిణభారత స్థాయి సైన్స్ ఫేర్‌కు ఎంపికయ్యాయి.

రాష్ట్రస్థాయి ప్రదర్శనలో ఒక ప్రయోగానికి తృతీయ బహుమతి కూడా లభించింది. ఈ నెల రెండు నుంచి నాలుగు వరకు జరిగిన జిల్లాస్థాయి ప్రదర్శనలో ఈ ప్రయోగాలు ప్రథమ స్థానాలను సాధించి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. జాతీయ, దక్షిణ భారతస్థాయికి ఎంపిక అయిన ప్రయోగాలను రూపొందించిన విద్యార్థులను విజయ్ సంస్థల సెక్రటరీ అమృతలత, విజయ్ హైస్కూల్ కరస్పాండెంట్ ప్రభాదేవి, ప్రిన్సిపాల్ వసంతావివేక్, వైస్ ప్రిన్సిపాల్ సుజాత అభినందించారు. ప్రతి సంవత్సరం తమ పాఠశాలనుండి జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలకు తమ ప్రయోగాలు ఎంపికవుతున్నాయని అన్నారు. 2002లో జాతీయస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో తమ పాఠశాల మొదటి స్థానాన్ని సాధించిందన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో కేవలం ఆరున్నర రూపాయల ఖర్చుతో మాడిన ట్యూబ్‌ను తిరిగి మూడేళ్ళపాటు వెలిగించు ప్రయోగానికి పూజ, నిహారిక, టీచర్ ఎం. నర్సింహాచారిలకు తృతీయ స్థానం లభించింది. ఈ ప్రయోగమే జాతీయస్థాయికి ఎంపికైంది. ఫుడ్ అండ్ హెల్త్ విభాగంలో ప్రియాంక, సమీర ఉపాధ్యాయురాలు డి. రేఖల ప్రయోగం దక్షిణభారతస్థాయి సైన్స్‌ఫేర్‌కు ఎంపికైంది.

కబురు
తేదీ 18-12-2003

43/03

## YOGA - 'FOR SOUND MIND IN SOUND BODY'







R. Sai Teja - VIII A2





S. Neha - V A4

## BODHAN DIST. LEVEL COMPETITION



P. Manoj Kumar - X A3, K.B. Praneeth - X A2, A. Sridhar - X A3, R. Sai Teja - VIII A2 & B. Manish - VIII A4,



N. Mounika - IV A3, C. Manogna - VIII A1, V. Aishwarya - IV A5, N. Manusha - IX A1 & S. Neha - V A4,



C. Manogna - VIII A1, N. Manusha - IX A1, N. Mounika - IV A3, V. Aishwarya - IV A5 & S. Neha - V A4,



R. Sai Teja-VIII A2, P. Manoj Kumar-X A3, K.B. Praneeth - X A2, A. Sridhar - X A3, B. Manish - VIII A4,

## జాతీయస్థాయి అర్చరీ టోర్నీలో ఇందూర్ బంగారు పతకం:

నిజామాబాద్ స్పోర్ట్స్, జనవరి 4 (ప్రభాత వార్త): రాష్ట్రస్థాయి అర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీలు 28 నుంచి మూడు రోజులపాటు మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లా కేంద్రంలో 49వ జాతీయస్థాయి పాఠశాలల అర్చరీ క్రీడాపోటీల్లో ఆంధ్రప్రదేశ్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకుందని ఫిటా, రేంజ్ విభాగంలో 49 పతకాలు సాధించారని జిల్లా అర్చరీ సంఘం కార్యదర్శి ఎన్. నర్సింహారెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లా నుంచి ఏడుగురు క్రీడా కారులు పాల్గొన్నారు............... పి. దీపికారాజ్ (విజయ్ హైస్కూల్), బాలికల అండర్ 17 విభాగంలో 80 మీటర్ల వ్యక్తిగత పోటీల్లో కాంస్యపతకం, టీమ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించింది.

బాలుర విభాగంలో హరితేష్‌రెడ్డి, చరితేష్ రెడ్డి (విజయ్ హైస్కూల్) అండర్ 14 విభాగంలో రజిత పతకాలు సాధించారు.

**వార్త**

తేదీ 5-1-2004

1/04

## విద్యార్థుల మనోవికాసానికి బాలల చిత్రాలు దోహదపడతాయి:

**ఇంచార్జీ జిల్లా విద్యాశాఖాధికారి టి. లింగయ్య**

నిజామాబాద్ రూరల్, జనవరి 19 (ప్రభాత వార్త): విద్యార్థుల మనోవికాసానికి బాలల చలన చిత్ర ప్రదర్శన ఎంతో దోహదపడుతుందని ఇంచార్జీ జిల్లా విద్యాశాఖాధికారి టి. లింగయ్య అన్నారు. నిజామాబాద్ పట్టణంలో బాలల చలన చిత్ర ప్రదర్శనను సోమవారం ఉదయం స్థానిక ముబారక్ నగర్‌లోని విజయ్ హైస్కూల్‌లో ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞాన, వినోద విషయాలలో పిల్లలకు చక్కటి అవగాహన రావడంవల్ల వారు భవిష్యత్తులో అన్ని రంగాలలో నిలబడుటకు ఇటువంటి చిత్రాలు ఎంతో తోడ్పడుతాయన్నారు.......... ఈ కార్యక్రమంలో ఇంచార్జీ డి.ఇ.ఓ టి. లింగయ్యతో పాటు కీర్తితరంగ క్రియేషన్స్ డైరెక్టర్ వాసు, విజయ్ కరస్పాండెంట్ వి. ప్రభాదేవి, ప్రిన్సిపాల్ టి. వసంతావివేక్, వైస్ ప్రిన్సిపాల్ పి. సుజాత తదితరులు పాల్గొన్నారు.

**వార్త**

తేదీ 20-1-2004

2/04

VIEWS OF ALUMINI

## ABOUT MY SCHOOL



I feel proud and lucky to be a part of such prestigious institution that imparts TOTAL EDUCATION at its best.

It makes every student's 'each today the better and tomorrow the best'. Thanks to my father for his ultimate choice of joining me in this institution.

**Deshpathi Sunil Kumar**
B.Tech.
**S/o Sri D. Gajanan Rao**
**Batch : 1998-99,**
**Adm.No.1370**

## విద్యార్థుల వికాసానికి బాలల చిత్రాలు

నిజామాబాద్ రూరల్, జనవరి 19 (న్యూస్ టుడే): విద్యార్థుల మనోవికాసానికి బాలల చిత్ర ప్రదర్శన ఎంతగానో దోహదపడుతుందని జిల్లా విద్యాశాఖ ఇన్‌చార్జ్ అధికారి టి. లింగయ్య అన్నారు. సోమవారం నిజామాబాద్ పట్టణంలో బాలల చిత్ర ప్రదర్శనను విజయ్ ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించారు. విజ్ఞాన విహారాల విషయంలో పిల్లలకు చక్కటి అవగాహన కలిగించడం వలన వారు భవిష్యత్తులో అన్నిరంగాలలో రాణిస్తారని అన్నారు. హిందీ, ఇంగ్లీషు, భాషలలో ఉన్న బాలల చలన చిత్రాలను తెలుగులోకి అనువదించి టెలివిజన్ వి.సి.డి., ప్రొజెక్టర్ల ద్వారా అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో ప్రదర్శించబోతున్నామని ప్రదర్శకుడు వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ హైస్కూల్ కరెస్పాండెంట్ ప్రభాదేవి, ప్రిన్సిపాల్ వసంతావివేక్, వైస్ ప్రిన్సిపాల్ పి. సుజాత తదితరులు పాల్గొన్నారు.

**ఈనాడు**

తేదీ 20-1-2004

3/04

## ఇందూర్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు - చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు







## విజయ్ హైస్కూల్ విద్యార్థుల విన్యాసాలు

**ఈనాడు**

తేదీ: 27-1-2004

4/04



విజయ్ హైస్కూల్ గ్రీన్‌కోర్ విద్యార్థుల ప్రదర్శన

**వార్త** ,తేదీ: 27-1-2004

5/04





యస్. సంపద



యస్. సంపద





ఈనాడు టోర్నీకి వెలుగు పి.డి సత్యనారాయణతో టోర్నీకి సహకరించిన పి.ఇ.టీలు



యస్. సంపద





**ఈనాడు** తేదీ 1-2-2004

## 'ఈనాడు' అథ్లెటిక్స్ పోటీల్లో గుభాళించిన ప్రతిభ

**(న్యూస్‌టుడే, నిజామాబాద్ స్పోర్ట్స్ )**

'ఈనాడు' వసుంధర ఆధ్వర్యంలో యువతులకు నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలు క్రీడాకారిణుల ప్రతిభ కు తార్కాణంగా నిలిచాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి 250 మందికి పైగా క్రీడాకారిణులు టోర్నీకి తరలి వచ్చారు. 100మీ॥, 200మీ॥, 400మీటర్ల పరుగు పందాలు, లాంగ్‌జంప్, హైజంప్ అంశాల్లో జరిగాయి. టోర్నీ వేదిక అయిన జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానం క్రీడా కారిణులతో కళకళ లాడింది. నిజామాబాద్ పట్టణంలోని........ యువతులతోపాటు వివిధ ప్రాంతాల పాఠశాలల, జూనియర్ కళాశాలల, డిగ్రీ కళాశాలల విద్యార్థినులు టోర్నీలో పోటీ పడ్డారు. 100 మీటర్లలో అత్యధికంగా 90 మంది క్రీడా కారిణులు పాల్గొన్నారు. 200 మీటర్లలో 49 మంది, 400 మీటర్లలో 37, లాంగ్‌జంప్‌లో 50, హైజంప్‌లో 27 మంది బాలికలు పోటీ పడ్డారు. పోటీల్లో నువ్వానేనా అన్నట్టు గెలుపునకు ప్రతీ క్రీడాకారిణి శ్రమపడాల్సి వచ్చింది. 100 మీటర్ల పరుగుపందెంలో తొలుత 11 హిట్స్‌లో నుంచి 20మంది ఎంపికయ్యారు. తిరిగి జరిగిన సెమీస్‌లో మూడు హిట్స్‌ల నుంచి ఆరుగురు ఫైనల్స్‌కు ఎంపికయ్యారు........ సంపద (విజయ్ హైస్కూల్, నిజామాబాద్)..... ఫైనల్స్‌కు అర్హత పొందారు.

**ఈనాడు**

తేదీ 1-2-2004

6/04

## టేబుల్ టెన్నిస్ టోర్నీలో ఇందూర్‌కు ఛాంపియన్‌షిప్

నిజామాబాద్ స్పోర్ట్స్, మే 23 (ప్రభాత వార్త): నిజామాబాద్‌లో మూడు రోజుల పాటు జరిగిన ఐదు జిల్లా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అండర్ 14, అండర్ 17, ఓపెన్‌టు ఆల్ పురుషుల, మహిళల విభాగంలో నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు, క్రీడాకారిణిలు మంచి క్రీడానైపుణ్యాన్ని ప్రదర్శించి అన్ని గ్రూప్‌లో ప్రథమ, ద్వితీయ పతకాలను సాధించి ఛాంపియన్‌షిప్ సాధించారు. పోటీల్లో కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి 200 మంది పాల్గొన్నారు.

**టేబుల్ టెన్నిస్ విజేతలువీరే:**

........ అండర్ 17 బాలికల విభాగంలో సంపద ప్రథమ, నాగవేణి ద్వితీయ..... మహిళల విభాగంలో సంపద ద్వితీయ స్థానంలో (విజయ్ హైస్కూల్ నిజామాబాద్) గెలుపొందారు. గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా బాస్కెట్‌బాల్ అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

**వార్త**
**తేదీ 24-5-2004**

14/04



Art by:
G. Teja Goud - VII A2
2005-06

## 2004-05

### ఊపిరి పోసింది వారే... ...ఉన్నతులను చేసింది వారే !

**'గురి'లో నాన్నే గురువు** (హరితేష్, చరితేష్, విలువిద్య క్రీడాకారులు)





**హరితేష్, చరితేష్ విలువిద్య క్రీడాకారులు**

చిన్ననాటి నుంచి ఆర్చరీ అంటే మాకు చాలా ఇష్టం. మేమిద్దరం కవల సోదరులం. నాన్న స్వతహాగా క్రీడాకారుడు కావడంతో మాకు ఆటలతో అనుబంధం ఏర్పడింది. చిన్ననాటి నుంచి విల్లు చేతబట్టి మా నాన్నతో మైదానానికి వెళ్లేవారం. ఆడుతూ పాడుతూ ఆర్చరీ నేర్చుకున్నాం. మా నాన్న హర్షవర్ధన్ (హాకీకోచ్)తో ఎక్కువసేపు మైదానంలోనే గడిపేవాళ్లం. ప్రస్తుతం మేమిద్దరం విజయ్ హైస్కూల్ లో తొమ్మిదో తరగతి చదువుతున్నాం. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాం. మా నాన్న మాకు కోచ్, ఆర్చరీ క్రీడలో మెలకువలు నేర్పి జాతీయ స్థాయికి ఎదిగేలా చేశారు. ఆయన కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నందుకు ఎక్కువగా ప్రయాణాల్లో ఉంటారు. అటువంటప్పుడు అమ్మే మమ్మల్ని గైడ్ చేస్తుంది. వేళకు విలువిద్య శిక్షణకు వెళ్లేలా చూస్తుంది. వారిద్దరి ఆశల మేరకే మేము రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచాం.

**ఈనాడు**
**తేదీ 25-7-2004**

15/04



జేసీవీక్ వారోత్సవాల సందర్భంలో జరిగిన 'డాన్స్ బేబీ డాన్స్' కార్యక్రమంలో పాల్గొన్న విజయ్ హైస్కూల్ విద్యార్థినులు

**ఈనాడు**
**తేదీ: 12-8-2004**

18/04

**ఆకట్టుకున్నసాంస్కృతిక కార్యక్రమాలు:**

నిజామాబాద్ (కల్చరల్), ఆగస్టు 15 (ఆన్‌లైన్): ఆదివారం ఉదయం 58వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్ నిజామాబాద్‌లో వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి............ విజయ్ హైస్కూల్ విద్యార్థులచే పిరమిడ్ ప్రదర్శన ఆకట్టుకొంది........ అనంతరం కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను రవాణాశాఖ మంత్రి సంతోష్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతుల పంపిణీ జరిగింది.

**ఆంధ్రజ్యోతి**
**తేదీ 16-8-2004**

19/04

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

నాగారం, ఆగస్టు 15 (ప్రభాతవార్త): 57వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో వివిధ పాఠశాలల విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి.............. విజయ్ హైస్కూల్ విద్యార్థులు ఆలపించిన నృత్య గీతాలు వీక్షకులను ఆనందింపచేశాయి.

**వార్త**
**తేదీ: 16-8-2004**

20/04



అలరించిన దేశభక్తి పాటలు
పాటల పోటీలలో హర్షిణి - IX

**ఈనాడు**
**తేదీ: 10-8-2004**

16/04



పరిమళించిన ప్రతిభా కుసుమాలు
'ఈనాడు' పోటీలలో అలరించిన విద్యార్థుల అభినయం
కార్తీక్ - IX A1 ఏకపాత్రాభినయం

**ఈనాడు**
**తేదీ: 11-8-2004**

17/04



Art by:
M. Ganga Sagar - IX A1
2005-06



'ఈనాడు' స్వాతంత్ర్య సంబరాల పాటల పోటీలో పాల్గొన్న తేజస్విని - VIII

**ఈనాడు**
**తేదీ: 16-8-2004**

21/04

